విజయనగరం మహారాజా ఇంజినీరింగ్ కళాశాల లో  కంప్యూటర్ సైన్స్ విభాగం లో గత సోమవారం మొదలైన డిపార్టుమెంటల్ ఫెస్ట్ టెక్ క్రెసీటా చివరి రోజు వేడుకలు ఘనం గా జరిగాయి. గత వారం రోజులుగా సాగుతున్న ఈ  టెక్ ఉత్సవాలు నిన్నటి ప్రత్యేక సమ్మేళనం తో ముగిసాయి.  ఈ టెక్ సంబరాల్లో భాగంగా వివిధ ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన పోటీలలో విద్యార్థులు  ఉత్సాహంగా పాల్గొన్నారు. వీటిని  విద్యార్థులు  అధ్యాపకుల సూచనలతో నిర్వహించడం విశేషం.

చివరి రోజైన శనివారం జరిగిన తుది సమ్మేళన కార్యక్రమానికి ప్రముఖ ఎలక్ట్రానిక్ దిగ్గజ కంపెనీ cisco నుండి భారత CSR అధికారి గౌ. అనురాగ్ శ్రీవాస్తవ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేదికపై మాట్లాడుతూ,  టెక్ విద్యార్థుల భవిష్యత్తు కు  ఇటువంటి డిపార్ట్మెంటల్ ఫెస్ట్ లు  ఎంతో దోహదపడతాయని తెలిపారు. కళాశాల  ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ అయిన డా. KVL రాజు  గారు, ప్రతీ ఏటా ఈ పోటీ లను నిర్వహిస్తామని, వివిధ కళాశాలల నుండి కూడా విద్యార్థులు వచ్చేలా వీటి నిర్వహణ సామర్ధ్యాన్ని పెంచుతామని  తెలిపారు.

తదుపరి ఆయన , వివిధ పోటీలలో ఉత్తీర్ణులు ఐన విద్యార్థుల కు మరియు అకాడమిక్ పెర్ఫార్మన్స్ లో బెస్ట్ పెర్ఫార్మన్స్ వాళ్ళకి , వివిధ జాతీయ , అంతర్ జాతీయ కోడింగ్ పోటీలలో పాల్గొని బంగారు పతకాలను పొందిన కళాశాల విద్యార్థులను సత్కరించారు.

నిన్న సాయంత్రం మొదలైన వేడుకల్లో  డీన్  ప్రొ.పి సీతా రామరాజు ., కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డా.పి.ఆర్.కె.వర్మ లతో పాటు సంబంధిత అధ్యాపకులు, విద్యార్థులు , తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిన్న సాయంత్రం మొదలైన వేడుకల్లో  విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నృత్య, నాటిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.